క్లుప్తంగా

స్ట్రాంగ్‌రూంకు తరలిన బ్యాలెట్ బాక్సులు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఎన్నికల అధికారులు శనివారం భారీ బందోబస్తు మధ్య సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్‌రూంకు తరలించారు. నియోజకవర్గంలో 1,310 మంది పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఓటర్లు ఉండగా వారిలో 1,027 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రభాకర్ తెలిపారు. ఈనెల 10న పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడం ముగియడంతో శనివారం పోస్టల్ బ్యాలెట్ బాక్సులను బందోబస్తు మధ్య సంగారెడ్డికి తరలించామన్నారు.

వేంకటేశ్వరాలయంలో పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రెండవ శనివారం కావడంతో తాడ్వాయి మండలంతో పాటు ఇతరమండలాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు వెంకట్‌రావు, శ్రీనివాస్, రాజిరెడ్డి, యాదగిరి, శివుడు, రమేష్ నాయి తదితరులున్నారు.

ఇంటర్‌లో అడ్మిషన్లకు ఆహ్వానం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మోడల్ కళాశాలలో ఇంటర్‌లో అడ్మిషన్లకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ కళాశాలలో 2024–25కు గాను ఇంటర్ ఫస్టియర్‌లో అడ్మిషన్ల కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులను చేసుకోవాలన్నారు.

48 గంటలు మద్యం దుకాణాలు బంద్



ఎల్లారెడ్డి : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసి ఉంటాయని ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ శనివారం తెలిపారు. ఈనెల 13న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మద్యం దుకాణాలు సీజ్ చేశామన్నారు. ఎల్లారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 7 వైన్ షాపులు, ఒక బార్‌ను సీజ్ చేశామన్నారు. ఈనెల 13న సాయంత్రం 6 గంటల తరువాత మద్యం దుకాణాల నిర్వహణకు అనుమతి ఉంటుందన్నారు.

48 గంటల పాటు 144 సెక్షన్

ఎల్లారెడ్డి : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా 48 గంటల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై మహేష్ శనివారం తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో ముగిసిన 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కామారెడ్డికి తరలిన కాంగ్రెస్ నాయకులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కామారెడ్డి జిల్లాకేంద్రంలో ప్రియాంకాగాంధీ రోడ్ షోకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడి రవి, పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులున్నారు.
బీబీపేట: కామారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు శనివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుతారి రమేష్ అధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బయల్దేరి వెళ్లారు.
దోమకొండ : కామారెడ్డిలో శనివారం జరిగిన ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి సభకు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. జెడ్పీటీసీ సభ్యులు తిర్మల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు ఐరేని నర్సయ్య, నర్సారెడ్డి తదితరులున్నారు.

ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ

- మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీయే
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



కోడిచిరలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు



ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ అంతంపల్లి నేతలు

భిక్కనూరు : పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవుతుందని కేవలం కల్వకుంట్ల కుటుంబం, గత పదేళ్లలో అక్రమాలు చేసిన వారు మాత్రమే ఆ పార్టీలో ఉంటారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. శనివారం భిక్కనూరు మండల కేంద్రంతో పాటు అంతంపల్లి, బస్వాపూర్, తిప్పాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ కిసాన్ విభాగం ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నేతలు అలకొండ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

మద్నూర్(జుక్కల్) : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మండలంలోని కోడిచిరలో శనివారం ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో శనివారం జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : ఎంపీ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్‌పై కాంగ్రెస్‌జెండా ఎగురుతుందని అసెంబ్లీ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాశ్‌రెడ్డి అన్నారు. శనివారం మహమ్మద్ నగర్, మాగి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వడ్డేపల్లి, సుభాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, ఆకాశ్ తదితరులున్నారు.
భిక్కనూరు : మండలంలోని శ్రీసిద్ధరామేశ్వరనగర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎలుగు రమేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. వీరందరికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఎంపీపీ గాలిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మీన దుర్గబాబు తదితరులున్నారు.

మోదీ మళ్లీ ప్రధాని కావాలి



బాన్సువాడలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు,



డోంగ్లీ మండలంలోని మొగాలో..

బీబీపేట : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శనివారం వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్‌ను గెలిపించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. పైడమ్మ ఆలయం వద్ద తమిళనాడు నుంచి వచ్చిన బీజేపీ నాయకులు మాట్లాడారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా నాయకులు పొన్నాల వెంకట్ రెడ్డి హాజరయ్యారు. బీజేపీ మండల అధ్యక్షులు బట్టుపల్లి రంజిత్ గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు పోసు శివకుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తదితరులున్నారు.
బాన్సువాడ : రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని శనివారం బాన్సువాడలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కొండని గంగారం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు పాశం భాస్కర్‌రెడ్డి, రఘువీర్, శ్రీనివాస్, అశ్విన్, రాజాసింగ్ తదితరులు ఉన్నారు.
మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని మొగా సమీపంలో బీజేపీ నాయకులు శనివారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
దోమకొండ : మండల కేంద్రంలో శనివారం బీజేపీ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీకి ఓటేయాలని కోరారు. మండల నాయకులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.
ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో బీజేపీ నాయకులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 12 వార్డులో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాములు, పోచయ్య తదితరులున్నారు.



దోమకొండలో..



ఎల్లారెడ్డిలో..

పథకాల అమలులో బీఆర్ఎస్ నంబర్‌వన్





ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే.. లింగంపేటలో..



భిక్కనూరులో..



దోమకొండలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): సంక్షేమ పథకాల అమలులో మాజీ సీఎం కేసీఆర్ నంబర్‌వన్‌గా నిలిచారని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంపత్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అయిలాపూర్, లింగంపేట, ముస్తాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రాములు, మల్లయ్య తదితరులున్నారు.
నిజాంసాగర్(జుక్కల్) : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి, బూర్గుల్, మహమ్మద్ నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు లింగాల రాంచందర్, సిర్నాపల్లి, సాయిలు, రవి, అఫ్జల్ తదితరులున్నారు.
భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు ఓటేయాలని కోరుతూ ఆ పార్టీ సోషల్‌మీడియా ఇన్‌చార్జి బోండ్ల సునీల్ ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు గంగళ్ల రవీందర్, చంద్రం, కర్రోళ్ల రాజు తదితరులున్నారు.
మాచారెడ్డి : బీఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ గౌడ్, ఎడపల్లి శ్రీనివాస్,మల్లేష్ యాదవ్,రాజు, తోకల మల్లేష్ ఉన్నారు.
పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని కాటేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మండల అధ్యక్షుడు విజయ్ దేశాయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి, సాయగౌడ్,మమ్మద్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గండ్ర మధుసూదన్‌రావ్, కుంచాల శేఖర్, గజవాడ శ్రీకాంత్, పాలకుర్తి శేఖర్, బొమ్మెర శ్రీనివాస్, బుర్రి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదు



తాడ్కోల్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ రూరల్ : ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఏనుగు రవీందర్‌రెడ్డి తన పదేళ్ల హయాంలో ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇల్లు కట్టలేదని, అలాంటి వ్యక్తి 10వేల ఇళ్లు నిర్మించిన తనను విమర్శిస్తున్నాడని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం దేశాయిపేట్, తాడ్కోల్ గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. పదేళ్లుగా ఎంపీగా ఏ పని చేయని బీబీ పాటిల్‌కు ఈసారి ఎన్నికల్లో ఓడించాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, గురువినయ్, నార్ల రవీందర్, శ్రావణ్, ప్రశాంత్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్వోసీ అందజేత



మాచారెడ్డి : పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామానికి చెందిన పల్లికొండ స్వామి వెన్నెముక ఆపరేషన్ కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి రు. 1.50 లక్షల ఎల్వోసీ ఇప్పించారు. ఈ మేరకు శనివారం బీజేపీ కార్యకర్తలు బాధితునికి ఎల్వోసీ అందించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం సదాశివనగర్ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని యాదవరావు, శ్రీమతి రావు దంపతులు రూ. 20,116లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్రీనివాస చార్యులు దాతలకు స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి సన్మానం చేశారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

మద్నూర్: పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో శనివారం ఆయన నియోజకవర్గ ఎన్నికల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజు ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని స్ట్రాంగ్ రూం, ఎన్నికల సామగ్రి పంపిణీ చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.

మండలంలోని సలాబత్‌పూర్ వద్ద గల చెక్‌పోస్టును తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం, డబ్బు అక్రమంగా తరలకుండా 24 గంటల పాటు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ ముజీబ్ పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డిలోని జీవదాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల వరకు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్‌కుమార్ తదితరులున్నారు.



ఎల్లారెడ్డిలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

జోరుగా కాంగ్రెస్ ప్రచారం





బాన్సువాడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, బోర్లంలో..

బాన్సువాడ/బాన్సువాడ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడ అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో, మండలంలోని బుడిమి, తాడ్కోల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లుగా డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఇప్పటిదాకా ఇవ్వలేదన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పావలా వడ్డీ డబ్బులు మహిళల బ్యాంకు ఖాతాల్లో వేశామని అన్నారు. గ్రామాల్లో మిగిలి ఉన్న కులసంఘాల భవనాలు, సీసీరోడ్లు, అసంపూర్తిగా ఉన్న పనులన్నీ ప్రభుత్వ అండతో పూర్తిచేస్తామని, కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోరెల్ శ్రీనివాస్ రావు, ప్రతాప్‌సింగ్, మంత్రి గణేష్, మాసాని శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులున్నారు.
నిజాంసాగర్(జుక్కల్) : నెలన్నర రోజుల నుంచి మైకుల మోతలతో దద్దరిల్లిన పల్లెల్లో మైకుల మోత మూగబో యింది. శనివారం సాయంత్రానికి ఎన్నికల ప్రచారం ముగియడంతో చివరి క్షణం వరకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు.
బాన్సువాడ రూరల్ : కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని బోర్లం గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె బోర్లం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో ప్రచారం నిర్వహించారు.
పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ఉపాధి హామి పనులు ప్రారంభించింది.కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండల కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్ అన్నారు. శనివారం మండలంలోని కాటేపల్లి గ్రామ శివారులో ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్ తదితరులున్నారు.
ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని తిమ్మారెడ్డి, జంగమాయిపల్లి, రుద్రారం, మత్తమాల గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు కృష్ణాగౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.
రామారెడ్డి : జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా సురేశ్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం రామారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్‌కు అభ్యర్థికి మద్దతుగా నిలవాలన్నారు.



నర్వలో..



కాటేపల్లి శివారులో..



రామారెడ్డిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వచ్చేనెలలో బ్రహ్మకుమారీస్ నేషనల్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్

కామారెడ్డి అర్బన్ : ప్రజాపిత ఈశ్వరీయ విశ్వ విద్యాలయం విద్యా విభాగం, రాజాయోగ పరిశోధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాజస్థాన్ మౌంట్ అబులో ఐదు రోజుల జాతీయ స్థాయి విద్యాకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి జయదీదీ తెలిపారు. ఆరోగ్య, సాధికారత కల్గిన భారత్ కోసం ఆధ్యాత్మిక విద్య (స్పిరిచ్యువల్ ఎడ్యుకేషన్ ఫర్ హెల్తీ, ఎంపవర్ భారత్) అనే అంశంపై ఐదో రోజు జాతీయ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు, పాఠశాలల నిర్వాహకులు జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో పాల్గొనవచ్చని 93965 23442, 75975 45115లో సంప్రదించవచ్చన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



రాజంపేట : మండలం గుండారం మాజీ సర్పంచ్ ర్యాకం లక్ష్మణ్ శనివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్గొండకుచెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు, అన్నారం మాజీ సర్పంచ్ తౌర్యా నాయక్, చందర్ నాయక్‌లు కాంగ్రెస్ చేరారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి ఉన్నారు.